## ప్రపంచ ఉత్తమ ఇంజనీరింగ్ ప్రాజెక్టుగా




# హైదరాబాద్ మెట్రో రైలు






హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన 'ప్రపంచ మౌలిక వసతుల నాయకత్వ సమావేశం'లో ఈ ఏడాది ఉత్తమ ఇంజనీరింగ్ ప్రాజెక్టు అవార్డు పురస్కారం దక్కింది. రూ.14,132 కోట్ల హైదరాబాద్ మెట్రో రైలును ప్రపంచంలోని వంద ప్రముఖ మౌలిక వసతుల ప్రాజెక్టులలో అత్యుత్తమమైనదిగా గుర్తింపు లభించింది.

మరిన్ని వశేషాలు 40, 41వ పేజీలో






# ప్రపంచ ఉత్తమ ఇంజనీరింగ్ ప్రాజెక్టుగా

# హైదరాబాద్ మెట్రో రైలు

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన 'ప్రపంచ మౌలిక వసతుల నాయకత్వ సమావేశం'లో ఈ ఏడాది ఉత్తమ ఇంజనీరింగ్ ప్రాజెక్టు అవార్డు, పురస్కారం దక్కింది. రూ.14,132 కోట్ల హైదరాబాద్ మెట్రోరైలును ప్రపంచంలోని వంద ప్రముఖ మౌలికవసతుల ప్రాజెక్టుల్లో అత్యుత్తమమైనదిగా గుర్తింపు లభించింది.




న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.రెడ్డి




వివిధ దేశాల్లో నిర్మాణంలో వున్న వంద ప్రాజెక్టులను వివిధ కోణాల్లో అధ్యయనం చేసి దేశ ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, ఇంధన సామర్థ్యం, కాలుష్య నివారణకు అవి ఎంతమేరకు ఉపయోగపడతాయో క్షుణ్ణంగా పరిశీలించి ఈ అత్యుత్తమ అవార్డుకు ఎంపిక చేస్తారు. వీటితోపాటు మన మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.రెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి ఇచ్చిన వివరణ, అద్భుతమైన ప్రజంటేషన్‌తో ఆకట్టుకున్న వైనం, మంచి వాక్చాతుర్యంతో ఈ ప్రాజెక్టు విధానంపై తన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌తో వివరించారు. ఈ ప్రాజెక్టుకు ఒక వరంగా ప్రాజెక్టుగానే కాక అర్బన్ డిజైన్ చేస్తున్నట్టు చెప్పడంతో పాటు రైల్వేస్టేషన్లు, బస్‌డిపోలు, లోకల్ రైళ్ళతో మెట్రో అనుసంధానం, స్కైవాక్‌లు, ఫుట్‌పాత్‌లు, మెట్రో స్టేషన్ నుంచి బైక్ స్టేషన్లు, సైకిల్ ట్రాక్స్‌ల ఏర్పాటు ప్రజలకు నిత్యావసర వస్తువులు, షాపింగ్ వస్తువులు, ఆఫీసులు, రెస్టారెంట్లు, హెల్త్ సదుపాయాల కల్పన, కాలుష్యాన్ని తగ్గించే విధంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే ప్రణాళిక వంటి అనేక విషయాలను వివరించారు.

## అతిపెద్ద మెట్రోరైలు ప్రాజెక్టు

ప్రపంచంలోనే ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో నిర్మించబడుతున్న అతిపెద్ద ప్రాజెక్టు అయిన హైదరాబాద్ మెట్రోను ఏవిధంగా తీర్చిదిద్దుతున్నారో అనేకమైన అవాంతరాలను ఎలా అధిగమించి నిర్మిస్తున్నారో వివరించారు. ఆర్థిక సంస్కరణల తర్వాత భారతదేశంలో టెలికమ్యూనికేషన్స్, విమానయాన, విద్యుత్ రవాణా, అనువిద్యుత్ రంగాల్లో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులను ఈ





సందర్భంగా శ్రీ రెడ్డి వివరించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం సాధ్యంకాని విధంగా మెట్రోరైలును ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో ఎలా కట్టగలుతున్నారన్న విషయమై వివిధ దేశాలు సవివరంగా ఆయనను అడిగి తెలుసుకున్నారు.

## అవార్డుల ప్రదానం

ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన అత్యున్నత అధికారులు, ఆర్థిక నిపుణులు, సలహాదారులు 400 మంది వరకు హాజరైన ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు వారి ప్రాజెక్టుల గురించి పోటాపోటీగా వివరించారు. అయినప్పటికీ హైదరాబాద్ మెట్రోరైలు ఇంజనీరింగ్ ప్రాజెక్టుకు ఈ అత్యుత్తమ అవార్డు లభించింది. సంస్థ ఎండి శ్రీ ఎన్.వి.ఎస్.రెడ్డి అవిరళ కృషి, పవర్ ప్రజంటేషన్‌లో ఆయన వివరించిన విధానంతో పాటు మన మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణంలో నవ్యత, విశేష ప్రతిభను కనపరిచిన ఎన్.వి.ఎస్.రెడ్డిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఆహుతులు ప్రముఖుల సమక్షంలో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఎం.డి. ఎన్.వి. ఎస్.రెడ్డితో పాటు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ బి.శ్యాంబాబ్, సి.ఎం. కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డిలు వైధికపైకి వెళ్ళి అవార్డును స్వీకరించారు.

– సన్నీరాజ్





భాగ్యనగరానికి సరికొత్త అందాలు : తీరనున్న ట్రాఫిక్ సమస్యలు

# చకచకా హైదరాబాద్ మెట్రోరైలు తొలిదశ కారిడార్లు

హైదరాబాద్ మెట్రోరైలు స్వప్నం త్వరలో సాకారం కానుంది. శరవేగంగా పూర్తవుతన్న ఈ మెట్రోరైలు ప్రాజెక్టుతో భాగ్యనగరం సరికొత్త అందాలను సంతరించుకోనుంది. ప్రజారవాణా రంగంలో పెను మార్పులకు నాంది కానున్న మెట్రోరైలు రాజధాని నగరంలో ప్రజల రాకపోకలను మరింత సులభతరం చేయనుంది. హైదరాబాద్‌ను పచ్చని ఆహ్లాదకరమైన జీవనానికి అనువుగా కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రోజురోజుకు నరకయాతనకు గురిచేస్తున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం ప్రకటించిన మెట్రోరైలు ఎప్పుడెప్పుడు పూర్తవుతుందా అని నగరవాసులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. వచ్చే ఏడాది ఆఖరు నాటికి తొలిదశ అయిన నాగోల్ – మెట్టుగూడ 8 కిలోమీటర్ల పరిధిలో మార్గం పూర్తవుతుందని భావిస్తున్నారు. దీనికి సంబంధించి టాటా కొరాస్ రైల్స్ (పట్టాలు) రాజధానికి చేరుకున్నాయి. మూడు కారిడార్లలో చేపడుతున్న 72 కిలోమీటర్ల మెట్రోరైల్ కారిడార్‌లతో స్టేషన్ నుంచి చుట్టుపక్కల కాలనీలకు చిన్న బస్సు సౌకర్యం కల్పించనున్నారు. ఆహ్లాదకర వాతావరణంలో దారళమైన వెలుతురుతో కూడిన స్టేషన్లు, ఎస్కలేటర్లు, ఎలివేటర్లు, స్కైవాక్‌లు, ర్యాంప్‌లతో ఆఫీసుల నుంచి ఇంటికి, ఇంటి నుంచి పనుల నిమత్తం నగరంలోని ఇతర ప్రాంతాలకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం దాని వుద్దేశం. స్టేషన్ హబ్‌లలో షాపింగ్‌తో పాటు వినోదభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు, సైకిల్ టాక్స్ అందుబాటులో వుంటాయి. పూర్తి భద్రత కోసం కొచ్‌లలో వీడియో కెమెరాలు, స్టేషన్లలో సిసిటివిలు, అత్యాధునికమైన ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు, స్మార్ట్‌కార్డుల ద్వారా తెరచుకుంటాయి. ఎంట్రీ ఆటోమెటిక్ డోర్‌లతో కూడిన సౌకర్యవంతమైన ఎసి కోచ్‌లు. ఈ ప్రాజెక్టు అనుకున్న సమయానికి పూర్తిచేసేందుకు ఎల్ అండ్ టి సంస్థకి చెందిన నిపుణులైన ఇంజనీర్లు అనేక అంతర్జాతీయ క్రేన్స్‌లతో పాటు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నారు.